# ఇన్లాండ్ లెటర్ కథలు

## ప్రజాస్వామ్యం

'వృద్ధ సైనికులకు ఉడతాభక్తిగా డబ్బు సహాయ పథకం' అని రాష్ట్రంలో కొత్తగా అధికారం చేపట్టిన ముఖ్య మంత్రి గారి ప్రకటనను చదవగానే ప్రకాశరావు గారి చత్వారం కళ్ళల్లో కొంచెం వెలుగొచ్చింది.

'రవి... ఓ రవి' వణుకుతున్న గొంతుతో మనవడ్ని పెద్దగా పిలి చాడా ముసలాయన. నిరుద్యోగ పర్వంలో మునిగిపోయి నీరసంగా వాంటెడ్ కాలమ్స్‌లో వెతుకుతున్న రవి, తాతయ్య పిలుపుకి విసుగ్గా వరండా లోకి వచ్చాడు. 'ఏంటి తాతయ్యా...పి లిచావు' అంటూ.

వైభవం కోల్పోయిన పడక్కుర్చీని గోతాం గుడ్డతో కుట్టి దానిమీద కూర్చుని ఒక అద్దం పగిలిన కళ్ళజో డులో నుండి తను వాంటెడ్ కాలమ్స్ వెతుక్కోవడానికి తీసుకున్న పేపరు తాలూకు మొదటి పేపరును చదు వుతూ తెరిచిన ముసలి తాతయ్యని చూడగానే రవి జాలిపడి విసుగును చుకుంటూ 'ఏంటి తాతయ్య పిలిచావ్' అని అడిగాడు.

'ఈ ప్రకటన చదివావా' అనడిగాడు తాతయ్య. చదివాను తాతయ్య ఇది పది రోజుల క్రితం పేపర్. ఆ పథకాన్ని ప్రభుత్వం వారు నాలుగు రోజుల్నుండి అమలుచేస్తున్నారు. మన ఇంటి చివరే ఆ ఆఫీసరు కార్యా లయం మొన్న నేను వెళ్ళి నీ గురించి 'మా తాతయ్య సైనికుడిగా కష్టపడి దేశానికి ఎంతో సేవ చేశాడు. ఆయ నకేమాత్రం సహాయం చెయ్యగలరూ, తరువాత ఆయన్ని తీసుకువస్తాను అన డిగా తాతయ్యా!'

'ఏమన్నారు వాళ్ళు?' ఆత్రంగా అడిగాడు తాతయ్య.

'మీ తాతయ్యకి నాలుగు వేల అయి దొందల రూపాయలిస్తాం... కాని ముందుగా మాకు లంచం కింద రెండు వేలు కట్టాలన్నారు తాతయ్యా!'

'పోనీ... ఆ రెండు వేలు మినహాయించుకునే మిగతా డబ్బు ఇవ్వమనకపోయావా, అడిగాడాయన ఆత్రంగా. ఆయన ఆత్రం ఆయనది... తన సేవకు ప్రతిఫలంగా ఇవ్వబోయే డబ్బుతో పేదరికంలో మగ్గుతున్న తన కొడుకు సంసారానికి సహాయపడాలని ఆయన ఆశ.

నువ్వెక్కడి పిచ్చివాడివి తాతయ్యా, ఆ డబ్బు ఇవ్వడే రాదట. ముందు నీ సర్టిఫికెట్లు నిజమైనవా కాదా అని చూస్తారట. ఆ తరువాత వాటిని పైకి పంపి వాళ్ళనుకున్న బడ్జెట్‌కు సరిపడ్డ వారికి మాత్రమే ఆ సహాయం చేస్తా రట. ఈ తతంగమంతా జరిగేసరికి రెండేళ్ళు పైనే పడుతుంది తాతయ్యా. మనం వాళ్ళకిచ్చే రెండు వేల రూపా యలివ్వడు అవ్వ ఎక్కడ నుండి తేవాలో నువ్వే చెప్ప తాతయ్యా!' అనడిగాడు రవి ఆవేశంగా.

యుద్ధంలో పరాయి దేశం వాడి సైనికుడిని ఒర్పుగా మాటువేసి ఎదు రుదెబ్బ తీసిన తాతయ్య కూడా మన ప్రజాస్వామ్యంలోని చిక్కుముడులిప్పే ఓర్పులేక నిరాశగా నిట్టూరుస్తూ పడ క్కుర్చీలో వాలిపోయాడు. రవి ప్రశ్నకు సమాధానం చెప్పకుండా.

– కె.లలితరాజ్



## అలక

"ఒరేయ్ తమ్ముడూ! ట్రాన్సిస్టర్ పాడ య్యింది. మీ 'టు-ఇన్-వన్' షాపులో రిపేరుకిచ్చిరాకూడదూ?"

"మా టూ-ఇన్-వన్నా? అదేంటి!"

"అదేరా మీ ఫ్రెండు రాము. ఆడ పిల్లలా వదుస్తాడే, అతను"

"అన్యాయం! మా ఫ్రెండును పట్టు కుని అంతలేసి మాటలంటావా?"

"లేదులే V.I.P కదా గౌరవిస్తాను. ఎవ్వరూ ఆడపిల్లలపై కామెంట్స్ చెయ్య డమే! అయినా వాడితో నీకు స్నేహ మేంటి? వెధవ స్నేహాలు, నువ్వూనూ!"

"ఇదిగో, వన్నేమైనా అను. నా స్నేహితుల్నంటే మాత్రం ఊరుకోను. అయినా మీ స్నేహితురాళ్ళంతా కల్సి బాయ్స్‌ని కామెంట్స్ చెయ్యట్లా? నిన్న ఆ రాజుగాడితో ఏం మాటలు? నా ఫ్రెండ్సు ఏమన్నా అంటే నాకెంత అవమానంగా వుంటుంది!?"

"ఏం మాట్లాడితే ఏమయ్యింది? అయినా ఆడపిల్లల గురించి చీప్‌గా కామెంట్స్ చేసే ఫ్రెండ్సు వున్నందుకు నువ్వు సిగ్గుపడాలి"

"సర్లే!.. నీకెవ్వరూ నా ఫ్రెండ్స్‌ని తిట్టడం తప్పవేరే పనేముంది? వంటింట్లో ఏదో మాడుతున్నట్టుంది వెళ్ళి చూడు"

"మాడితే మాడనీ! నాకే? ఎవరికి ఆకలేస్తే వాళ్ళు వండుకు తింటారు"

"వంట చేయడం మీ పని. వంట చేసుకోవాల్సిన ఖర్మ నాకేంటి? కాలు బయటపెడితే లక్ష హోటళ్ళు"

"వంట చేయడం మా పనెందుకవు తుంది. మీరు తినరా? హూ! అసలు నేనే ప్రధానమంత్రినైతే. హోటల్స్ బ్యాన్ చేసి, ఎవరి స్వయంపాకం వారే వండు కుతినాలని చట్టం చేసేదాన్ని!"

"నీ కల మరో జన్మలో నిజం చేసుకుందువులే. ఈ జన్మలో హోం మినిస్టరువై మా బుర్రలు తింటున్నావు చాలదా? నే బజారెళ్తున్నా!"

"ఒరేయ్! ఆగరా వంట పూర్త య్యింది. తినేసి వెళ్ళు. పొద్దున్ననగా తిన్నవాడివి"

"నాకేం వద్దులే! అడ్డమైన స్నేహితు లతో తిరిగి చెడిపోయాముగా. నాకు తిండెందుకు దండగ"

"అబ్బా ఎంత కోపం. అయినా నీవు చెడిపోవనే ఆత్మవిశ్వాసం నీకుందో లేదో తెలుసుకోవాలంటే పెద్దవాళ్ళతోనే స్నేహం చెయ్యి అన్నాడట బాపూజీ! నిన్నేమన్నా అన్నానా?"

"నేను ఉదయం నుండి తినలేదు. నీతో కలిసి తిందామని ఆగాను"

"నా కోసం పెద్ద త్యాగం చేశావులే"

"సర్లే పో! నేను నీరసంతో కళ్ళు తిరిగి పడిపోవాలంటే బాధ్యు డవు నువ్వే"

"అంత ప్రమాదం వుందా? సరే అయితే. నాకేం ఆకలి లేదు కానీ, ఏదో నీకోసం..."

"లోపలంతా తినాలనే వుంది కానీ, బ్రతిమాలించుకోవాలని ఆశ!"

"ఇదిగో మళ్ళీ! నాకేం వద్దు. నే వెళ్తున్నా"

"ఆగవోయ్! ఏదో జోక్‌గా అన్నాలే. నీ అలకలన్నీ దాచిపెట్టు. పెళ్ళిలో మీ అత్తగారిపై చూపించడానికి పని కొస్తాయ్. ఆకలి దంచేస్తోంది గాని పద!"

అక్కా తమ్ముళ్ళ అనుబంధం! ష్.. గప్‌చిప్!!

జయ కె.